ప్రజాసంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



6

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 09 , మే 2024 | పేజీలు : 07

# దేశంలో కాంగ్రెస్ వస్తే

## ప్రతి పేద వాడికి న్యాయం


### ఎంఎల్‌ఏ బాలునాయక్



**ప్రజాపక్షం/చందంపేట :** దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి పేద వాడికి న్యాయం జరుగుతుందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం చందంపేట, ముడుదండ్ల, పోల్య నాయక్‌తండా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కొరుతూ ఊరూరా ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్ధిస్తూ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. అధికారుల అండతో పది సంవత్సరాలు బిఆర్‌ఎస్ నాయకులు దేవరకొండ అభివృద్ధిని తుంగలో తొక్కారని కేసీఆర్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు. మండలంలో ముఖ్యంగా ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తిచేస్తామని రైతులు కొల్పోయిన భూములు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు బద్య, మల్లయ్య, సాధిక్, అనంతగిరి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫెసిలిటేషన్ కేంద్రాల గడువు రెండురోజులు పొడగింపు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ :** ఫెసిలిటేషన్ కేంద్రాల గడువు మరో రెండు రోజులు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వారికి ఆయా నియోజకవర్గాల పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఈ నెల 3 నుండి 8 వరకు ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కేంద్రాలను మరో రెండు రోజులు 9,10 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, సిబ్బంది ఇంకా పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోనివారు సత్వరమే వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## రఘువీర్ గెలుపు కోసం కృషి చేయాలి

**ప్రజాపక్షం/నందికొండ :** ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఎంఎల్‌ఏ జై వీర్ రెడ్డి అన్నారు. నందికొండ మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు, ఈర్ల రామకృష్ణ బుధవారం స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిని తన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ రఘువీర్ రెడ్డిని ఎంపిగా రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు కృషి చేయాలని ఎంఎల్‌ఏ కోరినట్లు ఆమె అన్నారు. అదే విధంగా నందికొండ మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు ఆమె తెలిపారు.



# ధాన్యం కొనుగోలుకు రోడ్డెక్కిన రైతన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** కొనుగోలు చేసి న ధాన్యాన్ని వెంటనే లారీలలో తరలించాలని కోరుతూ రైతులు ధర్నాకు దిగారు. జూలూరు పెద్దగూడెం గ్రామానికి చెందిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీల్లో తరలించేందుకు నిర్లక్ష్యం వహిస్తూ పెద్ద రైతుల ధాన్యాన్ని మాత్రమే పెద్దపెద్ద లారీలలో ముందుగా తరలించి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని నిరసిస్తూ బుధవారం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై ముళ్ళకంచె అడ్డుగా వేసి బైటాయించి రాస్తారోక నిర్వహించారు. ఒకవైపు అకాల వర్షా లు ముంచెత్తుతుండడంతో కొంతమంది రైతుల సీరియల్ నెంబర్ రాక కొనుగోలు చేయడం లేదని నిరీక్షిస్తూ లబోదిబోమంటూ ఇంద్రకీలాద్రి రైస్ మిల్లుల యజమానులపై పిఏసిఎస్ చైర్మన్ పై మండిపడ్డారు. సుమారు రెండు గంటలసేపు వాహనాలు నిలిచిపోయాయి.స్థానిక పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్ రైతులకు సర్ది చెప్పి మాట్లాడి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని అలాగే ధాన్యం కొనుగోలును వేగవంతం చేస్తానని లారీలపై వెంటనే తరలించేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ మాజీ సర్పంచ్ యాకరి రేణుకా నర్సింగరావు, ఎంపిటిసి శంకరమ్మ కిష్టయ్య, మార్కెట్ కమిటీ నాయకులు పాటి బుచ్చిరెడ్డి, ఐతిరాజు బిక్షపతి, రైతులు తదితర నాయకులు పాల్గొన్నారు.



గడీల పాలనకు, మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పాలి



7

## కారు గుర్తుపై ఓటు వేసి క్యామమల్లేష్‌ను గెలిపించండి



**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. బుధవారం మండలంలోని తాస్కానిగూడెం , ఇడికూడ గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలల వద్దకు వెళ్ళి కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అన్ని వర్గాలను మోసం చేసిన బిజెపి, కాంగ్రేస్ పార్టీలను ఓడించాలని , క్యామ మల్లేష్ కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటల వెంకన్న, మాజీ ఎంపిపి తోకల వెంకన్న, కురుపాటి సుదర్శన్, బొడ్డు సతీష్, అంజయ్య, శ్యామ్, హరినాధరావు, నల్ల లింగయ్య, కార్తీక్, సత్తయ్య, వెంకటేష్, వెంకన్న, కైలాస్ పాల్గొన్నారు.

## మోదీ ఓడితేనే దేశానికి రక్షణ : జూలకంటి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మూడవసారి మోడిని గెలిపిస్తే దేశాన్ని అమ్మేస్తారని, మోడి ఓడిపోతేనే దేశానికి రక్షణ ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి దేశఃలో ప్రజల మధ్య మత విధ్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడి చూస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఈనెల 19న నిర్వహించే సుందరయ్య వర్ధంతిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడిడ్డ, గాదె పద్మ, వినోద్‌నాయక్, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పరుశురాములు, ఎండి.అంజాద్, పాదూరి శశిధర్‌రెడ్డి, ఉర్మిల, పిల్లుట్ల సైదులు, రొండి శ్రీనివాస్, గోవర్ధని, సత్యనారాయణరావు, పాల్వాయి రాంరెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం మండలంలోని దిర్శించర్ల, కందులవారిగూడెం గ్రామాలలో విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు.అయోధ్య రామమందిరాన్ని నిర్మించిన మోదీ మరో మారు ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పార్ధనబోయిన విజయ్, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, చింతలచెరువు సతీష్, పంగ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ శ్రీను, ఫత్తేపురం వెంకటేష్, పంగ వెంన్న,బైరెడ్డి భక్తిరెడ్డి, యశ్వంత్ పాల్గొన్నారు.

### జెవివి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మర్‌క్యాంపు

**ప్రజాపక్షం/కోదాడరూరల్ :** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు బుధవారం ఆరవరోజు కొసాగింది.ఈ సందర్భంగా జెవివి నాయకులు పుప్పాల కృష్ణమూర్తి ,డిఎన్ స్వామిలు మాట్లాడుతూ విద్యార్థుల్లో వికాసాన్ని పెంపొందిచడానికి,సృజన్మాతకతను వెలికి తీయడానికి మ్యాథ్స్,డ్రాయింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యాభ్యాసం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి, జ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.5వ తగరతి నుండి 9 వ తరగతి చదువుతున్న 60 మంది బాలబాలికలు సమ్మర్ క్యాంపు ద్వారా వివిధ పోటీలలో శిక్షణ పొందుతున్నారన్నారు.కార్యక్రమంలో జెవివి కో ఆర్డినేటర్ జాఫర్, దండాల మధు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించేందుకు రైతాంగం సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/మునుగోడు :** రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయని బిజెపిని ఒంటరి చేద్దాం.. వ్యతిరేకిద్దాం.. శిక్షిద్దాం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు రైతాంగం సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా అఖిలభారత నాయకులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గూరి నరసింహాలు రైతంగాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న ఈ పది సంవత్సరాల కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు 4.26 లక్షల మంది. ఆత్మహత్యలు చేసుకున్నారని వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని అన్నారు. కరోన కాలంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం ఫలితంగా 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, సిపిఐ మండల



కార్యదర్శి చాపల శీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న , ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారి శంకర్, సిఐటియు మండల కార్యదర్శి యాసరాని శీను, సిపిఎం మండల నాయకులు వేములలింగస్వామి పాల్గొన్నారు.

## వ్యవసాయ చట్టాలను రద్దు చేయని మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** రైతులకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తానని మాట తప్పిన ప్రధాని మోదీకి బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో యావత్తు రైతాంగం,కార్మికులు,విద్యార్థులు,మేధావులు ఐక్యంగా ఓడించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండలంలోని వేపలసింగారంలో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జుల శంభిరెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్‌కు ఎంతో చరిత్ర ఉన్నదని, దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన రావి నారా యణరెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారని గుర్తు చేశారు. సిపిఐ బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మతతత్వ రాజకీయాలు చేస్తున్న బిజెపికి, రాజకరిపు పోకడకలకు పోయిన బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలు గుణపాఠం కావాలన్నారు.సమావేశంలో మండల కౌన్సిల్ సభ్యులు ,రైతు సంఘం నాయకులు ధన్‌రాజ్‌రెడ్డి, ఏఐటియూసి నాయకులు కామళ్ల అనంద్, గుజ్జుల శౌరెడ్డి, పలువురు యువకులు పాల్గొన్నారు.

## బిజెపి చేసిన తప్పులే ఇండియా కూటమికి శ్రీరామరక్ష

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** బిజెపి పార్టీ చేసిన తప్పులే ఇండియా కూటమికి శ్రీరామరక్షగా మారనున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ అనుబంధ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో సాధించిన విజయాలు చిన్నవే అయినప్పటికి అవసరానికి మించి ప్రచారం చేసుకుంటుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం, వ్యవసాయం ధ్వంసం చేసేందుకు నల్లచట్టాలు తీసుకవచ్చి వాటిని అమలు చేయలేక దేశ రైతులకు క్షమాపణ చెప్పడం,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను బిజెపి ప్రభుత్వం కల్పించలేదన్నారు.నల్లచట్టాలను రద్దు చేయాలని ఉద్యమించిన రైతులపై విచక్షణ



రహితంగా కాల్పులు జరిపి రైతుల ప్రాణాలు తీయడం,ఉపాధిహామీ పథకానికి నిధుల కోత విధించడం, యువతకు ఉద్యోగాల భర్తీని బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.దీంతో దేశవ్యాప్తంగా రైతులు,వ్యవసాయ కూలీలు,నిరుద్యోగుల్లో బిజెపి పట్ల తీవ్ర వ్యతిరేకత రావడం వలన ఇండియా కూటమికి సాకూనులంగా మారిందన్నారు.సమావేశంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్ పాల్గొన్నారు.

## బూర నర్సయ్యగౌడ్‌పై ఆరోపణలు తగవు



**ప్రజాపక్షం/శాలిగౌరారం :** బడుగు బలహీన వర్గాల బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ భూకబ్జా చేశాడని కాంగ్రేస్ పార్టీ వారు నిరాధరణ ఆరోపణ చేయడం తగదని తెలంగాణ గౌడ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం అయన శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రేపటి ఎన్నికల్లో నర్సయ్య గౌడ్ గెలుస్తున్నాడనే విషయాన్ని జీర్ణించుకోలేని కాంగ్రేస్ నాయకులు అబద్దపు భూకబ్జాను తెరపైకి తెచ్చి ఓడించాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. భూకబ్జా చేస్తే నిరూపించాలని డిమాండ్ చేశారు.ఒక బీసీ నాయకుడి ఎదుగుదల, ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి అసత్యపు ఆరోపణలు చేస్తే బీసీ లు ఊరకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రేస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ఒక పెద్ద క్రిమినల్, ఆయనే భూకబ్జా చేసిన ఘనుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు జమ్ము రమేష్ , విశ్వకర్మ యోజన తుంగతుర్తి కన్వీనర్ గిరిగాని యాదగిరి గౌడ్ , నాయకులు ఎస్.కె సయ్యద్ ,చాడ శ్యాంసుందర్ రెడ్డి ,చిత్తలూరి కృష్ణమూర్తి గౌడ్, గూడ సాయి కుమార్, గూడ లింగస్వామి గౌడ్ రావుల గణేష్, ఆలేటి నరేష్, హరీష్ గౌడ్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి హమాలీల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/శాలిగౌరారం :** శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన హమాలీ, నిరుపేద అయినా గుండ్లపెల్లి వెంకన్న ఇటీవల మరణించాడు. శాలిగౌరారం హమాలీలు వెంకన్న చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు బండారు శేఖర్, ఉపాధ్యక్షులు ఇప్పలపెల్లి యాదగిరి, కార్యదర్శి పోతుగంటి సైదులు, బట్ట శ్రీనివాస్,నిమ్మల యాదగిరి, ధనుంజయ్, వీరసోములు పాల్గొన్నారు.



## లఘుచిత్రం వీడియో ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** పట్టణంలోని రెడ్డికాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ సోహెల్ రూపొందించిన నూతన షార్ట్ ఫిల్మ్ వీడియోను బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. యువతను చైతన్య పరిచేలా లఘు చిత్రాలు తీయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అనూష, మహేష్, రమేష్, శివ పాల్గొన్నారు.

## ఆర్టీసీడిపో ఉద్యోగులకు వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ ఆర్టీసీ సంస్థ ఉద్యోగులకు రెండవ విడత గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌లో భాగంగా బుధవారం మిర్యాలగూడ డిపోలో ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం శ్రీదేవి, డిప్యూటీ ఆర్ఎంలు మాదవి, శివశంకర్‌లు సందర్శించి పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మీరు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే విధి నిర్వహణలో చురుకుగా ఉంటారని దాంతో సంస్థ ఆదాయం పెరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులో ఎవరికైనా సమస్య ఏరప్డితే నిపుణులైన డాక్టర్ల వద్దకు రిఫర్ చేసి వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఎం పాల్, సీఐ భారతిబాయి, ఎంఎఫ్ యాదగిరి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం

**ప్రజాపక్షం/వేములపల్లి :** సిపిఐఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డినీ అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ బుధవారం బుగ్గవాయిగూడెం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రొండి శ్రీనివాస్, అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పుట్ట సంపత్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, మాధవి, బుర్రి వెంకటరెడ్డి, కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నాగయ్య, గోపి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఓట్లు అభ్యర్థించిన బూర నర్సయ్య

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆత్మకూరు మండలంలో ఓటర్లను కలిసి ఓటు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశాన్ని ప్రగతి ప్రదంలో నడిపిస్తున్న మోడీ మన జిల్లాకు ఎయిమ్స్ హాస్పటల్ మంజూరు చేయడం పాస్పోర్ట్ కేంద్ర ఏర్పాటు చేయడం కేంద్ర విశ్వవిద్యాలయం జాతీయ రహదారులు మత శిశు ఆస్పటల్ చేనేత కార్మికులకు ఆసు యంత్రాలు హ్యాండ్లూమ్ కేంద్రాలు ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేశాడని వారన్నారు. ప్రజలు ఆలోచించి మోడీకి ఈసారి ఓటు వేసి భోనగిరి పార్లమెంట్లో నన్ను గెలిపించినట్లయితే ఈ ప్రాంత ప్రజల ఆశయాలను నెరవేరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామిరెడ్డి, రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బిలి ఇంద్రారెడ్డి, బొట్టు కృష్ణ, దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ, అనంతుల పాండురంగారెడ్డి, ఆంజనేయులు మేడి సాగర్, నరసింహ, శెట్టిపల్లి కుమార్, లోడి వెంకటయ్య, పరకాల రాంబాబు, బబ్బూరు లింగస్వామి, బబ్బూరి వీరస్వామి, లోడ్ వెంకటయ్య, పైల ప్రశాంత్, ఏలూరు పవన్ రెడ్డి, గద్దం స్వామి, గాదగాని కృష్ణమూర్తి, వినోద్ గణేష్ రెడ్డి, మధు, మహేష్, గణేష్, సాయి, నరేష్ పాల్గొన్నారు.



## వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో 16 రోజుల పండుగ సందర్భంగా బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ కుమారచార్యులు,మనోహరచార్యులు,ఇంచార్జి ఆలయ ఈవో వెంకటచలపతి,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం 20వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతిరాసి పద్మశ్రీనివాస్ గౌడ్,బూత్‌నెం.223లో టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా,బూత్‌నెంబర్ 222లో వల్లపుదాసు కృష్ణగౌడ్ ,షేక్ సైదా, బూత్‌నెంబర్ 229లో కోలపూడి యోహాన్, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణివెంకటేష్,బూత్‌నెంబర్ 202లో బెల్లంకొండ వెంకట నారాయణ,చింతకాయల రాము, బెల్లంకొండ రాజుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మల్లేష్ గెలుపు ఖాయం

ప్రజాపక్షం/చౌటుప్పల్ : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమని మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని బిసి కాలనీలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడుగు మల్లేష్, భీమగోని శ్రీరాములు, ఎండి.ఖాదీర్, సుర్వి బాలరాజు, రెడ్డమోని మల్లేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/మోత్కూర్ : బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ది పొందిన ప్రతి ఒక్కరు వెంట ఉండి గెలిపించాలని మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు కొండబోయిన రమేష్ పనకబంద గ్రామస్తులను కోరారు. బుధవారం అభ్యర్థి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి గడప గడపకు తిరుగుతూ పెన్షన్, లబ్ధిదారుల అందరి దగ్గరికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, రైతుబంధు మాజీ మండల కోఆర్డినేటర్ కొండ సోమల్లు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మాజీ ఎంపిటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు లోతకుంట స్వామి, మాజీ సర్పంచ్ లు బత్తిని తిరుమలేష్, బత్తిని హనుమంతు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నెబోయిన మచ్చగిరి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్, పొన్నె బోయిన నరసయ్య, ముక్కామల అంజయ్య, పైళ్ల బుచ్చయ్య, నల్లబోగుల ఉప్పలయ్య, లోతుకుంట అజయ్, బత్తిని మురళి, బోటిక అంజయ్య వడ్డేపల్లి యాదగిరి బీసు యాదగిరి వల్లందాస్ సత్తయ్య బశిపాక సైదులు లోతుకుంట యాదగిరి, లోతుకుంట నరేందర్, పొన్నె బోయిన నరసింహ, మారుపాక శేఖర్, లోతుకుంట మారయ్య, లోతుకుంట లచ్చయ్య, బత్తిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వేములూరి వాగు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని ప్రసిద్దిచెందిన వేములూరివాగు చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ,మత్స్య సొసైటీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవోకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ అతిపెద్ద నీటివనరు అయిన వేములూరి ప్రాజెక్టు యాతవాకిళ్లలో భూ ఆక్రమణకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు విస్తీర్ణం 1600 ఎకరాలు ఉండగా నేడు కనీసం వెయ్యి ఎకరాలు కూడా లేదన్నారు. వందల ఎకరాల చెరువు భూమి కబ్జాకు గురవుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టును నమ్ముకుని రైతులు,మత్స్య కార్మికుల కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. దోజర్లు, ప్రొక్లెయిన్‌ల ద్వారా చెరువు భూమి ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల, మత్స్య కార్మికుల ప్రయోజనాలు కాపాడేలా వేములూరి ప్రాజెక్టు, చెరువు,కుంటలు ఆక్రమణలకు గురికాకుండా హద్దు రాళ్లను ఏర్పాటు చేసి పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, యాతవాకిళ్ల మత్స్య సొసైటి మాజీ అధ్యక్షుడు ఈద నాగేశ్వరరావు, జొన్నలగడ్డ తిరపతయ్య చింతకాయల శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, జొన్నలగడ్డ వెంకన్న, ఈద ఆంజనేయులు, సతీష్, షేక్ నాగులమీరా, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి పున్నయ్య పాల్గొన్నారు.



## పైకప్పులు లేచిపోయిన జంగాలకు తార్పాలిండ్ల పంపిణీ

ప్రజాపక్షం/మోత్కూర్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మోత్కూర్‌లోని జంగాల కాలనీలో మంగళవారం వచ్చిన ఈదురుగాలులు, వర్షాలకు పైకప్పులు లేచిపోయిన జంగాలకు, ఇల్ల మీద కప్పుకునేందుకు తార్పాలిండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మి నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవ లందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎన్ చారి ,మోత్కూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి, కోశాధికారి బుస రవి, అనిల్ పాల్గొన్నారు.



## నేడు బిఆర్ఎస్ రోడ్ షో

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు హుజూర్‌నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డుషోలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొంటారన్నారు.కాంగ్రెస్, బిజెపిలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమెయ్యాయమని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, అమర్‌గౌడ్, నగేష్, రంగాచారి, కోల శ్రీనివాస్, రాంబాబు, రవీంద్ర పాల్గొన్నారు.



## బిజెపి గెలుపు ఖాయం



ప్రజాపక్షం/ చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపిగా బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు ఖాయమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ అన్నారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని తెలిపారు. భువనగిరి ఎంపిగా బూర నర్సయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, మునిసిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ పాల్గొన్నారు.

## బిజెపి గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుంది..



ప్రజాపక్షం/చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే దేశంలో అణగారిన వర్గాల రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వృత్తిదారుల సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల పాలన చేసిన బిజెపి కులగణన చేయడంలో విఫలం చెందిందని విమర్శించారు. జిఎస్టీ పేరుతో వృత్తిదారులపై పన్నుల భారం మోపిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టిందని అన్నారు. దేశంలో ప్రజలను బానిసలుగా మార్చే కుట్రలో భాగంగా రాజ్యాంగాన్ని మార్చడానికి పునుకుందని విమర్శించారు. భువనగిరి ఎంపిగా సిపిఎం అభ్యర్థి ఎండి.జహంగీర్‌కు వృత్తిదారులు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య,చేనేత సంఘం నాయకులు గంజి మురళి, రజక సంఘం నాయకులు బాతరాజు దశరథ, వృత్తిదారుల సంఘం బండారు నర్సింహ్మ, గోశిక స్వామి, లక్ష్మయ్య, ఆశోక్, శ్రీశైలం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం



ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) : మండలంలోని కొరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుదుబిందెల సైదులు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చుంచు శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, పాలసంఘం మాజీ చేర్మేన్ ఎరుకల రాములు గౌడ్, ఇప్పల్ల గ్రామ శాఖ అధ్యక్షులు వాకిటి సత్తిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, సీనియర్ నాయకులు శ్రీరాముల క్రిష్ణహరి,నరుకుదుబిందెల అంజయ్య, బెజ్జారబోయిన లక్ష్మణ్,పన్నాల ఎల్లారెడ్డి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరాస్వామి గౌడ్, కుమ్మరికుంట్ల పరమేష్, యువజన నాయకులు నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/యాదాద్రి :** భువనగిరి అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన జిల్లా కేంద్రమైన భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఓటు అభ్యర్థించారు. వాకింగ్, రన్నింగ్ చేస్తూ వాకర్స్‌తో ముచ్చటించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు చూపుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికలలో తమ అమూల్యమై ఓటును హస్తం గుర్తుకు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం జూనియర్ కళాశాల ముందు రోడ్డు కు ఇరువైపులా ఉన్న కూరగాయల వ్యాపారులను, టిఫిన్ సెంటర్స్, టీ స్టాల్స్, చికెన్ సెంటర్స్ వ్యాపారులను కలిసి కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.అనంతరం భువనగిరి రైల్వే స్టేషన్ లో ప్రయాణికులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు.రైల్వే ప్రయాణికుల సమస్యలను పార్లమెంటు లో ప్రస్తవించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.గత పది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే ప్రయాణికుల సమస్యలను పెడ చెవిన పెట్టాయని విమర్శించారు.ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, దేశంలో కూడా ఇండియా కూటమి విజయం తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైల్వే ప్రయాణికుల సమస్యలు పరిష్కారం జరుగుతాయని వివరించారు.అనంతరం భువనగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో ఆటో నడిపి రిక్షా కార్మికులను ఓటు అభ్యర్థించారు. చేయి గుర్తుకు ఓటేసి గెలిపించాలని



కాంగ్రెస్ పార్టీ తోనే పేద మధ్య తరగతి వర్గాలకు సంక్షేమం సాధ్యమని అన్నారు.ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , నియోజకవర్గ కోఆర్డినేటర్ శిరీష్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కుంభం కీర్తిరెడ్డి, పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,నియోజకవర్గ సేవాదళ్ నాయకులు ఉన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ల నరసింహాచారి, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన వియబాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. వెల్లంకి, ఇస్కిల్ల గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని పరిశీలించి వారు మాట్లాడారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం కాకపోవడంతో రోజుల తరబడి పడిగాపులు కాస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైస్ మిల్లులు టార్గెట్ అయిపోయిందనే సాకుతో ధాన్యం కొనుగోలు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వాతావరణంలో మార్పుల వల్ల అకాల వర్షాలతో ధాన్యం తడవడంతో కొనుగోలు నిరాకరిస్తున్నారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు అప్పులే మిగులుతున్నాయన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మేడబోయిన శ్రీనివాస్, ఎంపీటీసి ఎర్రోళ్ల లక్ష్మమ్మనరసింహా, మాజీ ఎంపీటీసీ బాబురావు అనుగ్రామరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌గా నిరంజన్‌రెడ్డి ఎన్నిక



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలకేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానంతో చైర్మన్‌గా నిరంజన్ రెడ్డిని బుధవారం ఎన్నుకున్నారు. గతంలో ఉన్న పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు మేరకు అవిశ్వాస తీర్మానాన్ని ఆయోదిస్తూ నూతన చైర్మన్ గా కొప్పుల నిరంజన్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సంబురాలు జరుపుకున్నారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** అమలుకు సాధ్యం కాని దొంగ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ మోసపోవద్దు అని తుంగతూర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రశ్నిస్తేనే కొన్ని అమలవుతున్నాయి. కొట్లాడే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాద్, టౌన్ అధ్యక్షుడు దేవగిరి పాల్గొన్నారు.

## ఘనంగా డిసిసిబి చైర్మన్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, మండల కార్యదర్శి పంజాల వెంకటేశం, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ,యస కవిత, మండల మహిళా అధ్యక్షురాలు అరుణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** మండలంలోని హన్మాపురం గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజు కాళ భైరవ అన్నారు. కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని బుధవారం ఉదయం బీజేపీ నాయకులు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వల్దాస్ రాజు కాళ భైరవ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంను ప్రారంభించి నెల రోజులు అయినా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని అన్నారు. రైతులను ఆదుకోకపోతే వారు అన్ని విధాలుగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. వెంటనే తడిసిన ధాన్యంతో పాటు మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు మనిక్యం రెడ్డి, మండల కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, శెంకర్, కొండల్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ సహాయక కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జిల్లాస్థాయి దోస్త్ సహాయ కేంద్రాన్ని స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానమ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే కళాశాలలోని సహాయ కేంద్రంలో పరిష్కారం పొందవచ్చని, దోస్త్ సహాయ కేంద్రం నుంచి ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయబడుతుందని అన్నారు. డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కోసం మే 6 నుంచి ప్రారంభమయ్యాయని, ఇట్టి ప్రవేశ ప్రక్రియ మూడు విడతల్లో జరుగుతుందన్నారు. ఇందు కోసం విద్యార్థులు ఆధార్‌కార్డు నెంబర్, మొబైల్ నెంబర్‌కు అనుసంధానమై ఉండాలని, దోస్త్ రిజిస్ట్రేషన్ కోసం పదవ తరగతి మెమో, ఇంటర్ హాల్ టికెట్ నెంబర్, కుల, ఆదాయ దృవపత్రాలు, 3వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ కండక్ట్‌లు, ఫోటోలు తీసుకోని రావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, దోస్త్ కోఆర్డినేటర్ యాదగిరి, నరసింహ పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకం రక్షణకై పోరాడిన సీపీఎం అభ్యర్థిని గెలిపించండి



**ప్రజాపక్షం/రామన్నపేట:** కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సాధించిన ఉపాదిహామి పథకాన్ని రక్షించాలని నిత్య పోరాటాలు చేసిన సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశంలు కోరారు. దుబ్బాక గ్రామంలో సీపీఎం అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపు కోసం ఉపాది కూలీల వద్ద ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రతిరోజు ధరలు పెంచుతూ పేదలపై భారాలు మోపుతూ ప్రభుత్వాలు కాలం వెల్లదీస్తున్నాయన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి డబ్బులు పంచి ప్రజలను వంచించి మోసం చేస్తున్నాయన్నారు. అలాంటి వారిని నమ్మకుండా ప్రజల కోసం పోరాటం చేసే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు.. రామన్నపేటలో సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో కందుల హనుమంతు, నీల అయిలయ్య, మేడి గణేష్, గొరిగె సోములు, గుండాల భిక్షం, గట్టు నరసింహ, గుండాల సుందర్, పైళ్ల పాపయ్య, పరమేష్, శ్రీశైలం, అనిల్, సురేష్ పాల్గొన్నారు.

## మార్కెట్‌లో వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



బీసు చందర్ గౌడ్

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి దాన్యమును వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు రూ.500 బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పుడు బోనసు లేదు ధాన్యం కొనుగోలు లేదని ఆయన ఆరోపించారు. వెంటనే మార్కెట్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, మండల కార్యదర్శి పంజాల వెంకటేశం, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ, యాస కవిత, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురి అరుణ, బీసు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భూములు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** బియన్ తిమ్మాపురం భూ నిర్వాసితుల భూములు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నాయకులు వల్దాస్ రాజ్ కాళభైరవ అన్నారు. బుధవారం బియన్ తిమ్మాపురం నూతన గ్రామాన్ని సందర్శించారు. బియన్ తిమ్మాపురం గ్రామం ముంపునకు గురవుతున్న కారణంగా హుస్సేనబాద్‌లో 107 సర్వే నంబర్లో ప్లాట్ నెంబర్లు వేసి గతంలో కేటాయించారు. కొన్ని ప్లాట్లు నెంబర్లు వెయ్యకుండా మిగులుగా ఉన్నాయి. ఆ ప్లాట్లు కొంత మంది కబ్జా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు పిన్నం గనేష్, నూనె బాలు, వలందాసు గండయ్య,బాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతా

**ప్రజాపక్షం/వలిగొండ :** పార్లమెంటు ఎంపీ ఎన్నికల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో రాజకీయాలను తారుమారు చేస్తున్న జై స్వరాజ్ పార్టీ అభ్యర్థి వేముల నరేందర్ ప్రచారంలో దూసుకుపోతుండడంతో ప్రజలు రాజకీయ నాయకులు ఆలోచనలు పడ్డట్టు అయింది. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలు ఒకేలా ఉండవని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజలు కూడా ఆలోచనపరులు రాజ్యాంగం కల్పించిన హక్కును ఓటు ద్వారా నిరూపించుకోవాలని భావిస్తున్నారు.

## విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని ఆదర్శ పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్‌గా నిలిచిన మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి నవ్య 9.5 జిపిఏ ఆదర్శ పాఠశాల టాపర్, హైస్కూల్ టాపర్‌గా పల్లెటి ఆఫియా 9.5 జిపిఏ సాధించిన విద్యార్థులకు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు నాంపల్లి సతీష్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పోలగోని అంజయ్య, చింతపల్లి శ్రీను, కలగోని జగన్, బోల్గం శ్రీకాంత్, లింగస్వామి, శేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర కీలకం..!

**ప్రజాపక్షం/ హాలియా :** పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర కీలకమని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం హాలియా లో నల్లగొండ పార్లమెంట్ స్థాయి యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు రోజులు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు.కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు లభిస్తుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదేళ్లపాటు కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి తీరుతుందని చెప్పారు.మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండేటి మల్లయ్య,పున్నా కైలాష్ నేత,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, యడవల్లి నరేందర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కోర్ర రామ్



సింగ్ నాయక్,నాగార్జునసాగర్ ఇంచార్జ్ లక్ష్మి,నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు జహంగీర్,శివాజీ నాయక్ మండల యూత్ అధ్యక్షులు నకిరేకంటి సైదులు మాదిగ,విజయ్ కుమార్ గౌడ్, జగదీష్ రెడ్డి,అంజి,ముని నాయక్, వినయ్,శ్రీకాంత్ ముదిరాజ్,సురేష్, హనుమంత రెడ్డి,దిలీప్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి, శ్రీనివాసరాజు,మహేష్,శ్రీకాంత్, కోటేష్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు మృతి



**ప్రజాపక్షం/చింతపల్లి :** అఖిలా భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా నాయకులు వట్టి కోటి శ్రీకాంత్ బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శ్రీకాంత్ తన మిత్రులతో కలిసి బుధవారం వైజాగ్ కాలనీ వెళ్ళి తన సొంత గ్రామమైన చింతపల్లికి తిరిగి వస్తుండగా తాను ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అతనితో పాటు కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తన స్వగ్రామమైన చింతపల్లిలో నేడు శ్రీకాంత్ అంత్యక్రియలు నిర్యహించనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా రెడ్ క్రాస్ డే




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్‌హంట్ జయంతిని పురస్కరించుకొని జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ జాన్ హెన్రీడూన్‌హంట్ జయంతిని ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ జె దశరథ, ఎస్ సరస్వతి, బుక్క ఈశ్వరయ్య, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాములు, సిబ్బంది సద్దాం హుస్సేన్, శ్రీనివాస్, కాంతమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడలో ప్రజాస్వామ్య పరిరక్షణ సభ

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న సాయంత్రం 6గంటలకు పట్టణంలోని యుటీఎఫ్ టీచర్స్ భవనంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జె.రాజు, ఎంఎ.ఖాదర్‌లు తెలిపారు. సభలో ప్రధాన వక్తగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు , రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్ పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎ.అజీజ్ గౌరవ అతిధిగా పాల్గొంటారని, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## కంచర్ల కృష్ణారెడ్డిని పార్లమెంట్‌కు పంపాలి...



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ మండలంలో కలిసి కట్టుగా పని చేసి ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ బుధవారం మండల కేంద్రంలోని సాయికృప ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అన్నారు. అహంకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక కళ్యాణ లక్ష్మి చెక్కులు బంద్ అయ్యాయి, కేసీఆర్ కిట్లు మాయం అయ్యాయి, తాగు నీరు కొరత వచ్చి రైతు బంధు జాడ లేదు, కరెంట్ కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని అబద్ధం చెప్పి కాంగ్రెస్ మహిళలను మోసం చేసిందని అన్నారు. ప్రచారంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌కు వస్తున్న ప్రజాధారణ చూసి బిజెపి, కాంగ్రెస్‌లకు నిద్ర పట్టడం లేదని అన్నారు. అనంతరం పార్టీలో కొంత మంది చేరికలు జరిగాయి. సాయంత్రం పట్టణంలో ఎంపి ఎన్నికల ప్రచారంను విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, దేవరకొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, రైబస మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జీవన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమావత్ దస్రు, మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరాం నాయక్, మంగ్ల నాయక్, మాజీ సర్పంచ్‌లు రమేష్‌నాయక్, జబ్బు యాదయ్య, దీప్‌లాల్, పవన్, రూప్లనాయక్, శంకర్‌నాయక్, పాండునాయక్, రావుల వెంకటయ్య, సైదిరెడ్డి, బోడ యాదగిరి, బీమ్లానాయక్, శేఖర్ యాదవ్, దాచేపల్లి నరేందర్, శ్రీను పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందినబిఆర్ఎస్ నాయకులు అండేకర్ అశోక్, అండేకర్ వెంకటేష్, చిక్కొండ పెద్దిరాజు, ఎండి చాంద్‌పాషాతో పాటు పలువురు నాయకులు బుధవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలు నాయక్ వారికి కాంగ్రెస్ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులయ్యే భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరిగాయన్నారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీ అవినీతికి పాల్పడిందని, అందుకే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారన్నారు. దేశంలో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం మతం, దేవుడి పేరు చెప్పి మనుషులను విడదీసి ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద రాజకీయాలను నిలువరించాలంటే, జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ బజారు, గౌని జంగయ్య, కృష్ణయ్య, శేఖర్, రామకృష్ణ, అభిలాష్ పాల్గొన్నారు.

## తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/గుండాల :** పిఏసిఎస్, ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల కారణంగా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతులు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గత నెలలో ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్ళు నానామాత్రంగానే నిర్వహిస్తూ ప్రభుత్వం, అధికారులు పర్యవేక్షణ లోపంతో రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన పంట తీర అమ్ముకొని సొమ్ము చేసుకుందామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద కు ధాన్యాన్ని తీసుకువస్తే అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తూ నెలల తరబడి కేంద్రాల వద్ద ఉంచడంతో అకాల వర్షాల వలన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దైన పరిస్థితి మండల కేంద్రంలో నెలకొంది. కేంద్రాల వద్ద హమాలీ కొరత, బస్తాల కొరత, లారీల కొరత సాకుతో రైతులను అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రైతులకు తీవ్ర నష్టం వటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి అకాల వర్షాల కారణంగా రంగు మారి, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి కేంద్రాలలో మిగిలి ఉన్న పూర్తి ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## నాయక్ సవారి మృతి బాధాకరం



**ప్రజాపక్షం/డిండి :** సిపిఐ చెరుకుపల్లి గ్రామశాఖ సభ్యుడు నాయక్ సవారి మృతి బాధాకరం అని సవారి మృతి కుటుంబానికి, సిపిఐ పార్టీకి తీరనిలోటని ఆయన లేని లోటు తీర్చలేనిదని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. బుధవారం చెరుకుపల్లి గ్రామంలో సవారి పార్థివ దేహంపై సిపిఐ జెండాను కప్పి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దిన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, యాదయ్య, రాములు, సాలయ్య, హనుమంతు, మధుకర్, అనిల్ పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా యాదగిరి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన చింత యాదగిరిని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గా బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేశ్ అధికారికంగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింత యాదగిరి మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని,తెలంగాణ ప్రభుత్వం రాబోయే రోజుల్లో దళితులకు ప్రవేశ పెట్టే ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అందేవిధంగా కృషి చేస్తానని నా పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేశ్,నా ఎన్నికకు సహకరించిన పురం సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సునీల్ సులెమన్ పాల్గొన్నారు.

## పట్టణంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం వినాయక నగర్ కాలనీలో విస్తృతంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు డా. వేణుధర్ రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుకు ఓటు వేసి నల్గొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, అందుగుల ముత్యాలు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు బొడిగె శంకర్‌గౌడ్, బూడిద మల్లేష్ యాదవ్, పెద్దిశెట్టి సుధాకర్, నాయిని ప్రభాకర్‌రెడ్డి, తోటపల్లి వెంకటయ్య, కొడిదల వెంకటయ్య, పాండునాయక్, టిజేఎస్ నాయకుడు కర్నెకంటి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోని వలస కార్మికులకు, యాచకులకు సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ బుధవారం దుస్తులను పంపిణి చేశారు. అదేవిధంగా వారికి భోజనం, నీళ్లు అందించారు. కార్యక్రమంలో రమాబాయి తదితరులు ఉన్నారు.

## పిఒ, ఎపిఒలకు మూడవ విడత శిక్షణ పూర్తి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొననున్న నియోజకవర్గం పరిధిలోని పీవోలు, ఏపీవోలకు కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మూడో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీవో, ఆర్వో శ్రీనివాస్‌రావు పరిశీలించి మాట్లాడారు ఎన్నికల విధుల్లో పాల్గొననున్న సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, జవహర్‌లాల్, సురేష్, ఎంఈవో బాలాజీనాయక్, మాస్టర్ ట్రైన్ బాలు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి ఆధ్వర్యంలో బిజెపిలో చేరికలు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ ః పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని, నల్లగొండలో పూర్తిగా కారు ఖాళీ అవుతూ బిజెపిలో చేరుతున్నారని పార్లమెంటు కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. నల్లగొండ మండలం నర్సింగ్ భట్ల పాతూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కారింగు సైదులు గౌడ్‌తో పాటు మరికొంత మంది వార్డు సభ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం బిజెపి కార్యాలయంలో రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాని కావాలని నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ చేతిలో మళ్ళీ మోస పోకుండా శానంపూడి సైది రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోగారి అనిల్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్,బచ్చనగూడెం ఎంపీటీసీ ఎరెడ్ల సరస్వతి,సుధాకర్ రెడ్డి, తిరుమలేష్ , పోతపాక లింగ స్వామి, మహేష్, క్రాంతి యాదవ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై సెమినార్



ప్రజాపక్షం/సూర్యాపేట ః ఈ నెల 9వ తేదీన పట్టణంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రమాదంలో భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు పౌర ప్రయాసామిక వేదిక సమన్వయకర్తలు కొంచెం చంద్రకాంత్, వీరేష్‌లు తెలిపారు. బుధవారం పట్టణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెమినార్‌కు ముఖ్య అతిధులుగా ప్రముఖ రచయిత, రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుత జాతీయ ఆర్థిక పరిస్థితిని, రాజకీయాలను అర్థం చేసుకుని ముందుకు సాగాల్సివుందన్నారు. గత పదేళ్ల మోదీ పాలన భారత ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందన్నారు. ఆర్థిక పరిస్థితిని మరింత కృంగతీసిందన్నారు. కొద్దిమందిరే దేశవనరులను ధారదత్తం చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో అవినీతిని చట్టబద్ధం చేశారని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రతి సందర్భంలో బిజెపి నాయకులు ప్రకటిస్తున్నారన్నారు. రాజకీయాలను మరింత కలుషితం చేసి రాజకీయాలంటేనే కాంట్రాక్టులు, కమిషన్‌లు అవినీతివనరుల దోపిడి అనే స్థాయికి దిగజార్చిన నాయకులు సరికొత్త నాటకాలతో ముందుకు వస్తున్నారన్నారు. సమావేశంలో బొడ్డు శంకర్, గోపి, సుగర్ వెంకన్న,ఉపేందర్ పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెల్పించాలి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి మండలంలోని బండసోమరం గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని రానున్న లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, మాజీ సర్పంచ్ మాధవి ఐలయ్య, ఉప సర్పంచ్ యాట రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు మజ్జిగ కుమార్, నాయకులు గుండాల సత్యనారాయణ గౌడ్, గ్రామ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహడ్) ః ప్రజాసంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మహ్మదాపురం, మెగ్యాతండా, ధర్మపురం, భక్తలాపురం, మొర్సకుంటతండా, గాజుల మల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం గ్రామాల్లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీలేదన్నారు. కార్పొరేట్ బిజెపి ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాలు వంటి హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నాడు ధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తండాలు,మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం, విద్యుత్, తాగు,సాగునీరు ఇచ్చిందన్నార. సూర్యాపేట ప్రాంతానికి కృష్ణా జలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలల లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. ఆగస్టు 15 లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని, ఎన్నికల కోడ్ ముగియగానే వారందరికి రూ.4 వేల పెన్షన్, మహిళలకు రూ.2500, వికలాంగుల పెన్షన్ రూ.6వేలు అమలు చేస్తామన్నారు. రెండు నెలలకు ఒకసారి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంతో గ్రామ సమస్యలను గుర్తించి అక్కడే పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి, గోదాల రంగారెడ్డి, సందీప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్, మాజీ జడ్‌పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వెంకన్నగౌడ్, నాయకులు చింత వెంకటేశ్వర్లు, నల్లపు శేషులక్ష్మీ రామ్మూర్తి, యడ్ల వెంకటరెడ్డి, దొంతగాని రాంబాబు, గుణగంటి యల్లయ్య, మాజీ సర్పంచ్ దొంతగాని గోపయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, నారాయణప్రవీణ్‌రెడ్డి, తొగరు వెంకటేశ్వర్లు, నాతాల వెంకటరెడ్డి, భూక్యా సందీప్‌రాథోడ్ , సముద్రాల రాంబాబు, నెమ్మది ఉపేందర్, భూక్య శివనాయక్, హుస్సేన్, కర్నాటి సైదులు, గుండు వెంకన్న, పందుల వెంకటేశ్వర్లు ,మాలోతు గోపాల్,గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాత నేరస్థులు, రౌడీ షీటర్స్‌ల కదలికలపై నిఘా



ప్రజాపక్షం/నల్లగొండ ః పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్థులను కట్టడి చేసేందుకు జిల్లా పోలీసు కార్యాచరణ రూపొందించి, నిఘా పెంచి అన్ని కోణాల్లో పోలీసు శాఖ దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 693 మంది గత ఎన్నికల కేసుల్లో గొడవల్లో ఉన్న పాత నేరస్థులు,రౌడీ షీటర్స్ లను బైండోవర్ చేసి మళ్ళీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికల పై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైన బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఏన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు జిల్లాలో 1677 పోలింగ్ కేంద్రాలకుగాను గతంలో జరిగిన ఎన్నికల్లో అల్లర్లు, గొడవల ఆధారంగా 313 సమస్యాత్మకం పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించి,ఈ సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాల పై దృష్టి సారిస్తూ ఎన్నికల రోజు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కేంద్ర సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీసు సిబ్బంది సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లను సందర్శిస్తూ ప్రజల్లో భరోసా కలిగించే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు చైతన్యం కల్పిస్తున్నామని, ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట ః పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 41వ వార్డు అన్నాదురైనగర్, 17వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు ఎంపి ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ఉద్యోగాలు ఇవ్వలేదని, రాముని పేరుతో ఓట్లు అడగటానికి వస్తున్నారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఒరిగేందేమీ లేదన్నారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందన్నారు.అన్నాదురైనగర్ గత పదేళ్ల కాలంలో ఎటువంటి అభివృద్ధి లేకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు.తమ పాలనలో అన్నాదురైనగర్ దత్తత తీసుకుని పేదలకు ఇండ్ల నిర్మాణం చేస్తామని , మంచినీటి సరఫరా చేసే పైపులైన్లు నూతనంగా నిర్మించి,నీటి సరఫరా మెరుగుపరుస్తామన్నారు. పర్యాటక కార్పొరేషన్ చైర్మన్‌గా తాను సద్దల చెరువును అభివృద్ధి చేస్తానన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణం,పెన్షన్, రేషన్‌కార్డులు ఇస్తామన్నారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పటేల్ రమేష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీవుల్లా, వెలుగు వెంకన్న, నాయకులు గట్టు శ్రీనివాస్,జ్యోతి, కరుణాకర్, వీరమల్లు, తండు శ్రీనివాస్, బైరబోయిన శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, కుమ్మరికుంట్ల లింగయ్య, జానకిరాములు, సాజిద్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, యాట వెంకన్న పాల్గొన్నారు.

## మాదిగల మద్దతు.. బిఆర్ఎస్ పార్టీకే...

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ ః తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలను తీవ్రంగా అణిచివేస్తున్నదని, రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి అని ఈ ఎన్నికల్లో తెలంగాణ ఎమ్మార్పీఎస్ బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారుపాక నరేందర్ తెలిపారు. స్థానిక మాజీ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకంగా పని చేస్తుందని, గతంలో ఎన్నడూలేని విధంగా 2024 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఒక ఎంపి స్థానం కూడా మాదిగలకు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. నల్లగొండలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయానికి ఎమ్మార్పీఎస్ పని చేస్తుందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నకరికంటి అంజయ్య మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ , మొండి కత్తి అశోక్ , బచ్చలకూరి నాగరాజు ,పొట్ట మురళి ,పెరిక నారాయణ మాదిగ , దైద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ఉద్యోగాల కోసమే ఎంఎల్‌సిగా బరిలో



ప్రజాపక్షం/నల్లగొండ ః రాష్ట్రంలో ఉచిత నాణ్యమైన విద్యను అందరికి అందించడంతోపాటు విద్య తర్వాత ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తాను పట్టభద్రుల ఎంఎల్ సి ఎన్నికల్లో స్వతంత్రంగా బరిలో నిలుస్తున్నట్లు అశోక అకాడమీ డైరెక్టర్ సీనియర్ జర్నలిస్టు పాలకూరి అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.యుపిసి యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ పనిచేసి ఉద్యోగాల నియామకాల విషయంలో పటిష్టంగా ముందుకు సాగాలని ప్రభుత్వాన్ని కి సూచించారు. గ్రూప్ 2 పోస్టులు 2000 నుంచి 3000 పెంచి నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా 2 లక్షల ఉద్యోగాలను కల్పించాలని అది కూడా ప్రతి జూలై లో చాప్ క్యాలెండర్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 46 ద్వారా ఎంతోమంది అన్యాయం అయ్యారని వారికి న్యాయం చేసే వరకు పోరాటం సాగిస్తానని తెలియజేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేసి ఆ పత్రాలు ఇచ్చి తామే ఇచ్చామని గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికి సరికాదన్నారు.ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ నిరుద్యోగులు బిక్షపతి, మల్లేష్, వాసు, వల్లి నాయక్, అస్మామిత్ర విష్ణువర్ధన్, ఆకాష్, నవీన్ ఉన్నారు.

## బిజెపి పార్టీలో పలువురు చేరిక

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : భారతీయ జనతా పార్టీలో చేరిన హన్మాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధినేని ఉపేందర్ బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీలో బుదవారం చేరారు. ఈ సందర్భంగా పాశం భాస్కర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కోసం అందరికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డె యల్లయ్య మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్ :** సూర్యాపేట జిల్లాలో సంచలనం సృష్టించిన సూర్యాపేట రూరల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మావోయిస్టు వడ్డె యల్లయ్య మృతదేహం జగ్గయ్యపేట సమీపంలోని బండిపాలెం గ్రామ శివారులో బుధవారం లభ్యమైంది. జగ్గయ్యపేట పోలీసులు అనుమానస్పదంగా ఉన్న మృతదేహం ఉండగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు వెళ్లి యల్లయ్య మృతదేహంగా గుర్తించారు. ఏప్రిల్ 18వ తేదీన భార్యభర్తల పంచాయతీ పరిష్కారం కోసమని జగ్గయ్యపేటకు వెళ్లిన యల్లయ్య తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పోలీసులతో పాటు సూర్యాపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలువురిని అనుమానంతో విచారించిన పోలీసులు వారం రోజుల



క్రితం ఆయన హత్యకు గురైనట్లు పత్రిక ముఖంగా వెల్లడించారు. మృతదేహం మాత్రం లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం దశదిన కర్మ చేశారు. ప్రత్యర్థులు యల్లయ్యను మొదట హత్య చేసి బండిపాలెం గ్రామ సమీపంలో పెట్రోల్ పోసి కాల్చేందుకు యత్నించినట్లు సమాచారం. మంటలు పెద్దగా వ్యాపించడంతో భయపడిన వారు దానిని చల్లార్చి అక్కడే గుంత తవ్వి మృతదేహన్ని పాతిపెట్టారు. జగ్గయ్యపేట తహసిల్దార్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో వారు సొంత గ్రామమైన యల్కారంలో పోలీస్ పహర మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

## యల్లయ్య మృతదేహనికి ఆర్డీఆర్ నివాళి

యల్లయ్య మృతదేహనికి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి యల్లయ్య మృతదేహనికి నివాళులర్పించారు. యల్లయ్య కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన ఆత్మకు శాంతిచేకూర్చాలని భగవంతున్ని పార్థించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

# అదనపు కోర్టు ఏర్పాటు చేయాలి.....

## బార్ కౌన్సిల్ డిమాండ్

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో అదనపు కోర్టును ఏర్పాటు చేయాలని బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కక్షిదారుల సౌలభ్యం కోసం అదనపు కోర్టు అవసరమని అన్నారు. చౌటుప్పల్ డివిజన్ కెంద్రంగా ఉండడం వల్ల మండలాల పరిధి పెరిగిందని తెలిపారు. సత్వర న్యాయ సేవలు అందలంటే కోర్టులను పెంచాలని అన్నారు. అదేవిధంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి,కార్యదర్శి మక్తలా నర్సింహ్మా, సభ్యులు స్వాతి, శేఖర్, శ్రీశైలం, బాల్యం వెంకటచలపతి, రవీందర్, శ్రీనివాస్, ఖయ్యూం, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలో నిన్న కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయధికారి దీప్తి, ఉద్యానవన శాఖ క్లస్టర్ అధికారి సైదులు ఏఈఓ మరియు రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ ప్రాథమిక అంచనా ప్రకారం ఆలేరు మండలంలో 81 ఎకరాల్లో మామిడి తోట, 2 ఎకరాల్లో నిమ్మ తోట మరియు 23 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. రెండు, మూడు రోజులలో కోసేందుకు సిద్ధంగా వున్న మామిడి కాయలు రాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఆందోళన చెందిన రైతులకు ధైర్యం చెప్పి రాలిన కాయలను ఏర్పించి త్వరగా మార్కెట్‌కు పంపడం వలన కొద్దిమేర నష్టం తగ్గించుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ సందర్శనలో ఏఈఓ శివకుమార్, రైతులు సంపత్, శంకర్, సందీప్, సత్తయ్య, శ్రీను, బాలరాజు పాల్గోన్నారు.

# భారీ వర్షానికి

## ఇంటి పైనుంచి లేచిన రేకులు

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. సారాజుపేట గ్రామంలో కరెంటు తీగలు మీద చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కొలనుపాకలో జైన్ మందిర్ దేవాలయంలో పెద్ద చెట్లు నేలకొరిగాయి, పూరి గుడిశా పైకప్పు కూలిపోయింది.

శర్బనాపురం గ్రామంలో సైదాపురం భాస్కర్, సీత కిష్టయ్య ఇళ్ల పై కప్పులు రేకులు ఈదురు గాలులతో వంగిపోయాయి. కొనుగోలు కేంద్రాలలో వడ్ల తడిచి ముద్దయ్యాయి.

# కార్పొరేట్ చేతుల్లో బిజెపి పాలన

**ప్రజాపక్షం/ఆలేరు :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశంలో అసమానతలను పెంచి పోషిస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ అన్నారు. బుధవారం ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో ఇందిరా గాంధీ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాకుండా దేశంలో ఉన్న ఓటర్లు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే బాగుంటుందని కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని రాకేష్ రెడ్డి అసత్య పదజాలంతో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీలు నెరవేర్చడంలో ముందు వరుసలో ఉన్నదని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో ఎట్లాగైతే అధికారంలోకి వచ్చిందో కేంద్రంలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు నరేంద్ర మోడీ ఓడిపోతున్నాడని కోపంతో ఏదేదో మాట్లాడుతున్నాడని వాపోయారు రాహుల్ గాంధీ



ప్రధానమంత్రి కావాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవాలని కోరారు అందుకు ప్రతి ఒక్కరు సైనికుడు లాగా పనిచేసి ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, సీనియర్ నాయకులు బీజాన భాస్కర్, వార్డు కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ముదిగొండ శ్రీకాంత్, లోకేష్, ప్రకాష్, సతీష్, మధు,భాస్కర్, భార్గవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/మునగాల :** ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి ముకుందాపురం, బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామాల్లో నిర్వహించిన ఆల్ ఇండియా కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో దేశంలో మోడి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ది చెప్పేందుకు సిద్ధపడ్డారని, రాహుల్‌గాంధీ సారథ్యంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, బుర్రి శ్రీరాములు, ఉప్పుల జానకిరెడ్డి, బచ్చు అశోక్, యలక శ్రీలత, పందిరి కళావతి, కాసర్ల కోటేశ్వరరావు, కాలె సామ్యేలు, నవీన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, దేవినేని రవి, శ్రీపాల్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లింది

**ప్రజాపక్షం/ఆలేరు :** రాష్ట్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు కాలం చెల్లిందని రాష్ట్రంలోనూ దేశంలోనూ మోదీ హవా నడుస్తుందని బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో వాటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశం మొత్తం మోడీ హవా నడుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ 12 నుండి 15 స్థానాలు గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్‌ను నమ్మే ప్రసక్తిలో ఓటర్లు లేరని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే చీదరించుకుంటున్నారన్నారు. భువనగిరిని గతంలో అభివృద్ధి చేసి చూపించాను మళ్లీ ఆశీర్వదిస్తే ఇంకా అభివృద్ధి



చేస్తానన్నారు. ఢిల్లీలో మోడీ భువనగిరిలో బూర గెలవడం ఖాయమన్నారు. ఎవరు ఎన్ని జిమ్మికులు చేసినానా గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, జిల్లా నాయకులు చిరిగి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు గంగేష్, మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, మాజీ టౌన్ అధ్యక్షుడు జాంగిర్, నాయకులు అంకిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని ఐకెపి కేంద్రాల్లో ఉన్న ఓడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కిర్ రాజేందర్ రెడ్డి మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో బుధవారం సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.



అకాల వర్షంతో తడిసిన ధాన్యంతో రైతులకు నష్టం కలిగిందని క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్‌గా చెల్లించి వడ్ల కొనుగోలు చేయాలని, అదేవిధంగా అకాల వర్షంతో ఒడ్లు రాలిన ప్రతి రైతుకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే విధ్వంసమే

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే విధ్వంసమేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని వేపలసింగారంలో ఇండియా కూటమి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలి పించాలన్నారు.రైతు వ్యతిరేక చట్టాలను ,ప్రజల సంపదను,శ్రమను దోచి కార్పొరేట్ శక్తుల చేతిలో పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో కార్మికులు,రైతులు, పేదవాళ్లకు వ్యతిరేకంగా విధానాలను అనుసరించడం సిగ్గు చేటన్నారు.ప్రజాస్వామ్యం కాపాడుకోవడం కోసం దేశాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మ,సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కుతుందని కొత్త పాత అనే తేడా లేకుండా కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి భువనగిరి ఎంపీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో 75 వేల ఒట్ల మెజార్టీని తీసుకువచ్చి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ బలాన్ని నిరూపించాల్సిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం తెలంగాణ ప్రజలకు వచ్చిందని తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేసి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి రెండు లక్షల పైన ఓట్ల మెజార్టీతో భువనగిరిలో విజయం సాధిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాముల నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజు గౌడ్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, హేమంత్ రెడ్డి,మాజీ సర్పంచులు, రాంపల్లి మహేష్ గౌడ్, కవిత వెంకటేష్ గౌడ్, చీర సత్యనారాయణ, రాం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పైలెట్ రాజేష్, నాయకులు,మర్రి భగవంతు రెడ్డి, బేతాళ శ్రీనివాసులు, తునికిమహేష్, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, సలీం, బాబు, ఉపేందర్ యాదవ్,మాల నాయకులు పాల్గొన్నారు.

# గడీల పాలనకు, మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పాలి

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అసెంబ్లీ ఎన్నికల్లో గడీలపాలనకు చమర గీతం పాడిన పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ జనం ముందుకు వచ్చే దొర పాలనకు అంతం పలికి, కేంద్రంలో అధికారంలో ఉండి మతాల మీద దేవుళ్ళ మీద రాజకీయాలు చేస్తున్న మతతత్వ బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం తుర్కపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకొని,అన్ని రంగాలకు అస్తవ్యస్తం చేసిన బిఆరెస్ గడీల పాలనను బొందపెట్టామని,అలాగే దేశంలో దేవుణ్ణి అడ్డం పెట్టుకొని రాముని పేరుతో రాజకీయం చేస్తున్న మతతత్వ బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో సైతంత బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పల్లె పహాడ్, వీరారెడ్డి పల్లి,కొండాపూర్ గ్రామాల్లోని పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.